
## పెద్దల సబ్బాతుబడి పాఠములు

# దేవునితో ఒక బంధుత్వములో ఎదుగుట

## రెండవ త్రిమాసం-2026



**ఏప్రిల్, మే, జూన్ - 2026**


గ్రంథకర్త

**నైనా ఏట్కిసన్**

అనువాదం

**చింతా ప్రకాష్**

# విషయ సూచిక


1. దేవునితో నీ యొక్క బంధుత్వము ఎంత సౌఖ్యముగానున్నది? ..................... మార్చి 28-ఏప్రిల్ 3

2. దేవునిని తెలుసుకొనుటకు ........................................................... ఏప్రిల్ 4-10

3. గర్వముతో వచ్చే సమస్య ........................................................... ఏప్రిల్ 11-17

4. బైబిలు అనబడే దేవుని వాక్యముతో సమయము గడుపుట ......... ఏప్రిల్ 18-24

5. బైబిలు గ్రంథమును ఏవిధముగా చదువవలెను ........................... ఏప్రిల్ 25-మే1

6. ప్రార్థన యోధులు ........................................................................ మే 2-8

7. ఒక బలమైన జీవితము కొరకు సహాయపడే మంచి అలవాట్లు.................... మే9-15

8. విశ్వాసము కలిగియుండుట .................................................................. మే 16-22

9. పాపము, శుభవార్త మరియు ధర్మశాస్త్రము ...................................... మే23-29

10. పాపము నిమిత్తము పశ్చాత్తాపపడుట
మరియు దేవుని యొక్క క్షమాపణ.........................................మే 30-జూన్ 5

11. శ్రమలు మరియు ఆశాభంగము...................................................జూన్ 6-12

12. యేసును గురించి సాక్ష్యమిచ్చుట ............................................ జూన్ 13-19

13. శాశ్వత కాలము యేసుతో ..........................................................జూన్ 20-26

సంపాదక వర్గము

| | | |
|---|---|---|
| సంపాదకుడు | : | సారయ స్కిడ్‌వీలర్ |
| సహ సంపాదకులు | : | షారోన్ థామస్ క్రూస్, ఎస్తేర్ దాస్ |
| | | విల్యం ఫాగల్, మార్జి ఇంగ్లీష్ |
| ప్రచురణకర్త | : | లియో అలెగ్జాండర్ గ్రీవ్ |
| కళ మరియు కూర్పు | : | లార్స్ జెస్టినన్ |
| పసిఫిక్ ప్రెస్ కోఆర్డినేటర్ | : | మిగుఎల్‌వాల్డినియా |
| ఎలెన్ జి వైట్ ఎస్టేట్ | : | డ్వెయిన్ ఎస్ మాండ్ |

పెద్దల సబ్బాతుబడి బైబిలు అధ్యయన దర్శిని సెవెంతు-డె ఎడ్వెంటిస్టు జనరల్ కాన్ఫరెన్సు వారి ఆధ్వర్యమున తయారు చేయబడింది. ప్రపంచ వ్యాప్తంగా నున్న సబ్బాతుబడి మాన్యుస్క్రిప్ట్ ఇవాల్యుయేషన్ కమిటీ సభ్యులు కన్‌సల్టింగు సంపాదకులుగా వ్యవహరిస్తారు. అందువలన గ్రంథకర్త ఉద్దేశాలు, తలంపులు పూర్తిగా అధ్యయానికి రావు.

సులభంగా అవగాహన కొరకు సిద్ధపర్చబడిన ఈ పెద్దల సబ్బాతుబడి పాఠములు శ్రీ ఏంజిల్స్ డెఫ్ మినిస్ట్రీస్, పోస్టుబాక్సు 1946, గ్రీన్‌బెల్ట్, ఎం.డి.20768 వారి సహకారముతో సిద్ధపర్చబడినవి.

సంపాదక కార్యాలయము
**12501 ఓల్డ్ కొలంబియా పైక్**
**సిల్వర్ స్ప్రింగ్, మేరీలాండు-2094**
వెబ్‌సైట్: http:./www.absg.adventist.org

సెవెంత్-డె ఎడ్వెంటిస్టు తెలుగు సంఘాలకు వారి యాజమాన్యం తరఫున పంపిణీ నిమిత్తం ఈస్టు సెంట్రల్ ఇండియా యూనియన్ ఆఫ్ యస్.డి.ఎ. హైదరాబాద్, వారి ద్వారా ముద్రించబడిన పెద్దల సబ్బాతుబడి పాఠాలు.
ఫోన్ : 040-23200079, 23201832

**డి.టి.పి, ముద్రణ :**
వంశీ గ్రాఫిక్స్ & ప్రింటర్స్, విజయవాడ.

# పరిశుద్ధ సబ్బాతుబడి కార్యక్రమము

**మొత్తము 90 నిమిషాల కార్యక్రమము ఉ॥ 9.30 నుండి 11 గం॥ల వరకు**

10 నిమిషాలు ప్రార్థన చేసి, 4 లేక 5 కీర్తనలు పాడించవలెను

| సమయము | కార్యక్రమము | సూచనలు | పాల్గొనే వారి పేరు |
|---|---|---|---|
| 2 నిమిషాలు | మౌన ప్రార్థన | | వేదిక మీద యున్నవారు |
| 3 నిమిషాలు | ఆహ్వానము | (ఆహ్వానించువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రారంభ కీర్తన | (నెంబరు, పాట పేరు) | .............................. |
| 2 నిమిషాలు | వేద పఠనము | (చదుపు వారి పేరు) | .............................. |
| 2 నిమిషాలు | ప్రారంభ ప్రార్థన | (చేయువారి పేరు) | .............................. |
| 15 నిమిషాలు | సాక్ష్యం, నేచర్ టాక్ | (చెప్పవారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రత్యేక కీర్తన | (పాడువారి పేరు) | .............................. |
| 10 నిమిషాలు | మిషన్ పొలపు వార్తలు | (చదువువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రత్యేక పాట | (పాడువారి పేరు) | .............................. |
| 30 నిమిషాలు | సబ్బాతుబడి పాఠము | (చెప్పవారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | సబ్బాతుబడి కానుకలు, కీర్తన | | .............................. |
| 2 నిమిషాలు | కానుకల ప్రార్థన | (చేయువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ముగింపు కీర్తన, ప్రార్థన | (చేయువారి పేరు) | .............................. |

**సూచనలు :**

1. సభ్యులందరూ వారమంత సబ్బాతుబడి పాఠమును చదివి, అర్థము కాని విషయములను అడిగి తెలుసుకొనవలెను.
2. హాజరు తీసుకొని, ప్రార్థనతో ప్రారంభించి, క్లుప్తముగా అర్థగంటలో పాఠమును బోధించి, ప్రార్థనతో ముగించవలెను.
3. పై కార్యక్రమమును సబ్బాతుబడి నాయకులు నడిపించవలెను.
4. సబ్బాతుబడి కానుకలను సబ్బాతుబడి ట్రెజరర్ లెక్కించి, క్రింద వ్రాయవలెను.

| | | | |
|---|---|---|---|
| తేది : ------------- | మొదటి వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | రెండవ వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | మూడవ వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | నాల్గవ వారము | రూ॥ | ------------- |

ట్రెజరర్ ...................................................... పాస్టరు ..........................................

# ఉపోద్ఘాతం : దేవునితో ఒక బంధుత్వములో ఎదుగుట

ఒకవేళ నీవు సెవెంతు డే ఎడ్వంటిస్టు క్రైస్తవ సంఘ సభ్యుడుగా పెరిగియుండవచ్చును లేక ఎడ్వంటిస్టు సంఘ విశ్వాసమునకు క్రొత్త వారైయుండవచ్చు. నీవు పెద్దల బైబిలు అధ్యయన గ్రంథములు చదివి యుండవచ్చును. లేక ఈ విశ్వాసమునకు సంబంధించి బహు కొద్ది పుస్తకాలే చదివి యుండవచ్చును.

అయితే నీ నేపథ్యము ఏమైనప్పటికి "దేవునితో ఒక బంధుత్వములో ఎదుగుట" అనే ఈ అంశము నీ కొరకే ఏర్పాటు చేయబడినది. బైబిలులో ఉన్న ఇతర అన్ని అంశాలను గూర్చి సరియైన అవగాహన కలుగుటకు ఈ అంశము మన ఎల్లరకు సహాయపడుతుంది. నేడు దేవుని గూర్చి నీవు కలిగియున్న పటము ఏమిటి? ఆయన ఎవరో నీకు తెలుసా? మరియు నీవు ఆయనను ప్రేమించుచున్నావా? లేక దేవుడు నీకు ఒక అపరిచితుడుగానే ఉన్నాడా? ఒకవేళ నీకు అపరిచితుడుగానే ఉన్న యెడల ఈ పాఠములు అధ్యయనము చేయుయుండగా ఆయనను నీవు అర్థము చేసుకొనుటకు సహాయము చేయమని దేవుని ప్రార్థించు. బైబిలు అధ్యయన సమయము మరియు ప్రార్థన సమయములో క్రొత్తదనము ఏవిధముగా తీసుకొని రావలెనో అనే సందేహము నీకు కలుగవచ్చును లేక నీ హృదయములో గూడుకట్టుకొనియున్న గర్వమునకు వ్యతిరేకముగా నీవు పోరాటము చేయవలసి యున్నదేమో! నీకు మరింత విశ్వాసము మరియు జ్ఞానము అవసరమని నీలో కోరిక ఉన్నదేమో! లేక దేవుని యొక్క ధర్మశాస్త్రమునకు (పది ఆజ్ఞలకు) మరియు పాపమునకు మధ్య ఉన్న సంబంధమును గూర్చి విపులముగా గ్రహించాలనే కోరిక నీలో ఉండియుండవచ్చును లేక 'అపరాధమును క్షమించుట' అనే అంశమును గూర్చి ఇంకా ఎక్కువ నేర్చుకోవాలనే ఆశ నీలో ఉండవచ్చును లేక నీకు ఎదురయ్యే నిరుత్సాహములకు మరియు పాపమునకు వ్యతిరేకముగా నీవు చేసే పోరాటములో విజయము ఏవిధముగా సాధించగలమనే విషయాన్ని నేర్చుకోవాలనెడి కోరిక నీవు కలిగియుండవచ్చును. లేక ఇతరులు ఎదుర్కొనుచున్న కష్ట సమయములలో నిరుత్సాహము చెందవలదని వారిని ఏవిధముగా ప్రోత్సహించగలనో అనే ఆలోచన నీలో బలముగా ఉండి యుండవచ్చును.

నీకు దేవునితో ఉన్న బాంధవ్యమే అతి ప్రాముఖ్యమైన బంధుత్వమైయున్నదని ఆయనతో బాంధవ్యము నిర్మించుటకు వేచిచూడకు. ఎంత బలముగా ఆ బంధుత్వమును నిర్మించుకొనగలవో అంత బలముగా నిర్మించుకో. దేవునితో బంధుత్వమును నిర్మించుకొనుటకు నీకు ఇదే అనుకూల సమయము. అది ఎప్పుడు భవిష్యత్తులో జరిగే పని అనుకొనవద్దు. దేవునితో నిర్మించుకునే ఈ బంధుత్వము నీకు కలిగియున్న ఇతర బంధుత్వములు బలపడుటకు సహాయపడును. నీకు వివాహమైన యెడల దేవునితో నీకున్న బంధుత్వము, నీకు పిల్లలున్న యెడల వారితో నీ యొక్క బాంధవ్యమును బలముగా చేయును. దేవునితో నీకున్న బాంధవ్యము నీ స్నేహితులతో నీకున్న సంబంధము బలముగా చేయును. దేవునితో నీకున్న బాంధవ్యము నీ జీవితములో నీవు తీసుకునే నిర్ణయము నీకు మేలుకరమైనవిగా ఉండును. వినోదము కొరకు మరియు ఇతర విషయాల మీద నీవు చేసే ఖర్చుల మీద నియంత్రణ కలిగి ఉంటావు. నీ ఆశయములు నీ కలలు సక్రమమైన మార్గములలో ఉండునట్లు నడిపించును.

దేవునితో నీకున్న బాంధవ్యము భవిష్యత్తులో యేసుతో నీ జీవితమునకు ఒక నిరీక్షణను కలుగజేయును.

నీతో బంధుత్వము కలిగి యుండాలని దేవుడు కోరుచున్నాడు. ఈ అంశము చాలా విశాలమైనది. బైబిలంతటిలోను ఈ అంశము ఇమిడియున్నది. అందుచేత ఈ అంశమును మనము అనేక రీతులలో అధ్యయనము చేయవచ్చును. బైబిలులో ఉన్న వివిధ భావములను గూర్చి వివిధ వృత్తాంతములను గూర్చి, వివిధ వాక్యములను గూర్చి ఈ అంశము ఆధారముచేసుకొని అధ్యయనము చేయవచ్చును. అయితే ఈ త్రిమాసములో మనము కొన్ని భావములు, వచనాలను గూర్చి మాత్రమే చదువుకొనగలము.

నీవు నేడు దేవునితో ఎటువంటి బంధుత్వము కలిగియున్నను ఈ పాఠములు మాత్రము నీ కొరకే వ్రాయబడినవి. చివరిగా ఈ త్రిమాసములోని 13 పాఠాలు చదువుట ద్వారా యేసు యెడల నీకున్న ప్రేమ "మేల్కొల్పబడును" అని అర్థము. నీవు యేసును కొనుగొని పరిశుద్ధముగా నీ జీవితమును ఆయనకు సమర్పించుకొనే విధముగా ఈ పాఠములు సహాయపడును గాక.

ఈ అధ్యయన మార్గదర్శి బంధుత్వములను గూర్చినదై యున్నందున ఈ పాఠములు గత సబ్బాతుబడి పాఠములకు కొంత భిన్నముగా ఉండవచ్చును. ఈ సబ్బాతు బడి పాఠములు వ్యక్తిగతమైన దేవుని గూర్చినవై యున్నందున, వ్యక్తి గతముగా నీతో సంభాషించుచున్నట్లు ఉండును. ఈ దేవుడు నిన్ను గూర్చి వ్యక్తిగతముగా తెలుసుకోవాలని కోరుచున్నాడు. ఎలెన్ జి వైట్ ఈ విధముగా చెప్పుచున్నది. "ఎల్లప్పుడు దేవునికి విధేయత కలిగియున్న క్రైస్తవ జీవితము పెద్ద మరియు శక్తివంతమైన అద్భుతమై యున్నది" -యుగయుగాల ఆకాంక్ష, పుట 407. దేవునితో మనకున్న బాంధవ్యమును వివరించుటకు బైబిలు "ఒక పరుగుపందెము" అనే చిత్రపదములను వాడెను. అదే పందెములో విజేతలైన వారికి బహుమానములు లేక కొన్ని ప్రతిఫలములను అందజేస్తారు. మనము పాల్గొనే పరుగుపందెములో ఒక్కొక్కరికి ప్రతిఫలముగా "ఒక కిరీటము" (1కొరింథి 9:24,25) ఇవ్వబడును.

మరియు దేవునితో నిత్యజీవము అనుగ్రహింపబడును. మన ఆధ్యాత్మిక పరుగు పందెము దీర్ఘమైన పందెము. ఆకస్మికముగా విరమించుకొనెడిది కాదు. కొన్ని సమయాలలో పరుగెడుతూ పరుగెడుతూ ఆగిపోవచ్చు లేదా ముందుకు పడిపోవచ్చు అట్టి పరిస్థితి సంభవించినప్పుడు వెంటనే మనము లేచి తిరిగి పందెమును కొనసాగిస్తాము. మనము పాల్గొనుచున్న పరుగు పందెము కష్టమైనదనిపించినా ముందుకు పరుగెడుతూ ఉండాలి. నిజముగానే కష్ట సమయాలు ఎదురవుతాయి (హెబ్రి 12:4-11). అయితే శుభవార్త ఏమంటే మనతో పాటు ఇతరులు కూడా ఆ పరుగు పందెములో పరుగెట్టుచున్నారు. మనతో కలిసి పరుగెత్తేవారు యేసును మరియు బైబిలును ప్రేమించే వారైయుందురు. అన్నిటికన్నా ప్రాముఖ్యమైన విషయమేమంటే యేసు మనకు సహాయకుని అనుగ్రహించును. ఆ సహాయకుడే పరిశుద్ధాత్మ. యేసు ఈ విధముగా మనకు వాగ్దానము చేసెను. "నేను తండ్రిని వేడుకొందును మీ యొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును. లోకము ఆయనను చూడదు. ఆయనను ఎరుగదు కనుక ఆయనను పొందనేరదు. మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతో కూడా నివసించును. మీలో ఉండును. (యోహాను 14:16,17).

మన జీవితమునకు సంబంధించిన పరుగుపందెములో మనము ఒంటరిగా పరుగెట్టుటలేదు. అందుకు దేవునికి వందనాలు. యేసు వాగ్దానము చేసిన ఆ సహాయకుడు మనతోనే ఉంటాడు. ఆ సహాయకుడు మనలో జీవిస్తాడు. ఆయన మనలను బలవంతులనుగా చేయును. మనము పరుగు పందెములో పాల్గొనేటపుడు మనకు సహాయము చేస్తాడు. పరుగు పందెములో మనము కొనసాగుచుండగా "యేసువైపు చూచునట్లు" మనకు ఆ సహాయకుడు తోడ్పడును. ఆ సహాయకుని "ఆదరణకర్త"యని కూడా పిలువబడెను. యేసు మన విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైయున్నాడు (హెబ్రీ 12:2).

నైనా ఏట్సుసన్ అను నేను ఈ సబ్బాతుబడి మార్గదర్శినిని వ్రాయుచుండగా ప్రపంచ వ్యాప్తముగా ఉన్న క్రైస్తవ సంఘమునకు చెందిన క్రైస్తవులమైన మన హృదయములను పరిశుద్ధాత్ముడు తట్టి నడిపించాలని ప్రార్థించుచున్నాను. మనము దేవునికి బహు సమీపముగా చేరుదుము గాక. మన జీవితాలలో దేవునితో ఉన్న బాంధవ్యము చాలా ప్రాముఖ్యమైనది.

అందుచేత మనమందరము కలిసి ఈ సబ్బాతుబడి పాఠములను అధ్యయనము చేయుట ద్వారా దేవునితో మనకుండవలసిన బాంధవ్యమును గూర్చి నేర్చుకొని ఆయనను ప్రేమించి జీవింతుముగాక. నైనా ఏట్సున్ గారు సెవెంతు డే ఎడ్వంటిస్టు క్రైస్తవ సంఘానికి చెందిన జనరల్ కాన్ఫరెన్సు వారు ప్రచురము చేసే 'యేసునందు జీవించుట' అనే సబ్బాతు బడి పాఠములకు ప్రధానగ్రంథకర్తగా బాధ్యతలు నిర్వహించుచున్నారు. నైనాగారు మేట్‌ను వివాహము చేసుకున్నారు. ఈ దంపతులకు కిశోర ప్రాయములో ఉన్న ముగ్గురు సంతానము కలరు.

1వ పాఠం మార్చి 28- ఏప్రిల్ 3

# దేవునితో నీ యొక్క బంధుత్వము ఎంత సౌఖ్యముగా నున్నది

## సబ్బాతు మధ్యాహ్నము మార్చి 28

**ఈ వారమునకు చదువ వలసిన వాక్యాలు : ప్రకటన 3:14-17; ప్రకటన 3:20; ఆది 2:7; యోహాను 15:1-11; లూకా 11:13.**

**కంఠతవచనం : "తండ్రి నన్ను ఏలాగు ప్రేమించెనో నేనును మిమ్మును ఆలాగు ప్రేమించితిని. నా ప్రేమయందు నిలిచియుండుడి" (యోహాను 15:9)**

దేవునితో నీ యొక్క బంధుత్వము ఎంత సౌఖ్యముగానున్నది? అది సజీవముగాను మరియు బలముగాను ఉన్నదా? అనుదినము నీవు దేవునితో సమయము గడుపుచున్నావా? దేవుని వాక్యమైన బైబిలును చదువుచున్నావా? ఒక స్నేహితునివలె దేవునితో సమయము గడుపుచున్నావా? దేవుని వాక్యమైన బైబిలును చదువుచున్నావా? ఒక స్నేహితుని వలె దేవునితో నీవు మాట్లాడుచున్నావా? నీ జవాబు అవునయితే ప్రతిదినము ఈ విషయాలన్నింటిని చేయుటకు ఎంత సమయాన్ని వెచ్చించున్నావు?

దేవునితో నీకున్న స్నేహమును గూర్చి ప్రజలతో మాట్లాడుచున్నావా? నీ జీవితములో దేవునితో నీకున్న బంధుత్వము చాలా ఆశ్చర్యమైనదని నీవు వారికి చెప్పితివా? లేక దేవునితో నీకున్న బంధుత్వము బలహీనమైపోవుచున్నదా? అప్పుడప్పుడు చదువుట, ధ్యానించుట మరియు ప్రార్థించుట చేయుచుండవచ్చును. అవునా? నీవు నిజాయితిగా మాట్లాడిన యెడల దేవునితో నీ యొక్క బాంధవ్యము వాడిపోయి లేక బలహీనపడి యుండవచ్చును. లేక దేవునితో బాంధవ్యము అటు వేడిగాను లేక చల్లగాను కాకుండా ఈ రెండింటి మధ్య యుండి యుండవచ్చును. అటు వేడిగాను లేక ఇటు చల్లగాను లేక ఉన్న స్థితిని బైబిలు 'నులివెచ్చని స్థితి' అని దానికి ప్రత్యేకమైన పేరు పెట్టెను (ప్రకటన 3:16 చదువుడి)

పరలోకములో ఉన్న దేవదూతలు మనలను గూర్చి ఏమనుకుంటున్నారో అని నీకు ఎప్పుడైనా ఆశ్చర్యము కలిగిందా? మనము దేవునిని ఎందుకు ఎక్కువగా ప్రేమించలేకపోతున్నామో అని వారు ఆశ్చర్యపడుచున్నారా? మనము అనుదినము దేవునికి సమీపముగా ఎందుకు చేరలేకపోతున్నామని వారు అనుకొనుచున్నారా? కాని వాస్తవానికి దేవునితో స్నేహ బంధము కొనసాగుట వలన అది మన జీవితాలను నేడు మరియు భవిష్యత్తులోను మార్చివేయగలదు.

దేవునితో మన బాంధవ్యము అనే అంశమును గూర్చి అందరమూ ఈ వారము ఆలోచన చేయుదము. దేవునితో మన బాంధవ్యము బలపడాలనే కోరిక నీలో ఉన్నదా? నీ జవాబు 'అవును' అనుకున్నట్లయితే నేడే దేవునితో నీ బాంధవ్యము ఏ స్థితిలో ఉన్నదో

ముందుగా నిన్ను నీవు నిజాయితీగా ప్రశ్నించుకో అటు తరువాత యేసు బైబిలులో ఇచ్చిన సలహాను అనుసరించుడి.

–ఏప్రిల్ 4, సబ్బాతు దినమున ఈవారమునకు ఏర్పాటు చేయబడిన పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

**ఆదివారం** **మార్చి 29**

## ఇప్పటికిప్పుడు దేవుని గూర్చి మనము ఏమనుకొనుచున్నాము?

**(ప్రకటన 3:14-17)**

ఇప్పుడు యేసుతో నీకున్న సంబంధం గురించి మాట్లాడమని నీవు యేసును అడిగినయెడల ఆయన ఏమి చెప్పును? ఇప్పుడు ఆయనతో నీకున్న బాంధవ్యము బలముగా ఉన్నదని చెప్పగలుగుతుందా? లేక భూతకాలములో (గడచిన కాలములో) మాత్రమే ఆయన నీతో ఉన్న సంబంధము బలముగా ఉండెడిదని చెప్పునా? కడవరి దినములలో తన ప్రజలను గూర్చి యేసు మాట్లాడవలసి వస్తే ఆయన జవాబు ఎట్లుంటుంది? అవును. యేసు మనలను గురించి ప్రకటన 3:14-22లో మాట్లాడుచున్నాడు. "నమ్మకమైన సత్యసాక్షిగా ప్రజలకు దేవుని యొక్క సత్యవర్తమానమును చెప్పుచున్నాను అని ఆయన ఆరంభించి "దేవుడు సృష్టించినదంతయు నా చేతనే సృష్టించబడెను" అని చెప్పెను (ప్రకటన 3:14) న్యాయస్థానములో నమ్మకమైన సత్యసాక్షి అబద్ధము చెప్పదు. మనము నమ్మదగిన సత్యసాక్షి యేసు. యేసు చెప్పే ప్రతి విషయము సత్యమే

**ప్రకటన 3:14-17 చదువుడి. నేడు యేసుకు తన ప్రజలతో ఉన్న బాంధవ్యమును గూర్చి ఇక్కడ మాట్లాడుచున్నాడు. నీవు నిజముగా ఎవరైయున్నావనే విషయము ఈ వాక్యములు ఏవిధముగా చూపించుచున్నవి?**

.............................................................................................

కడవరి దినాలలో (అంత్యకాలములో) జీవించుచున్న క్రైస్తవులకు యేసు యొక్క వర్తమానము ఉద్దేశింపబడినది. మనము ఆయనకు తెలుసని యేసు చెప్పుచున్నాడు. ఆయనకు ఏమి తెలుసు? మనము వెచ్చగానైనను లేక చల్లగానైనను లేమని ఆయనకు తెలుసు. అనగా మనము ఆయనను ప్రేమించుటలేదు. ఆయనను ద్వేషించడము లేదు. నులివెచ్చని స్థితిలో ఉన్నాము. నులివెచ్చని క్రైస్తవులముగా ఉన్న మనము దేవునితో ఎక్కువ సమయము గడపలసిన అవసరమున్నదని అనుకొనము. ఇక్కడ, అక్కడ ఏదో కొద్ది సమయము దేవునితో గడిపితే సరిపోతుందని అనుకుంటాము. అయితే అది సరిపోదు. మనము గ్రహించినదానికన్నా ఎక్కువగా దేవుని అవసరము మనకున్నది. పరిపూర్ణమైన హృదయములతో యేసు కొరకు మనము జీవించాలి. లేనియెడల పూర్తిగా ఆయన కొరకు జీవించవద్దు. దేవుని దృష్టిలో మనము నులివెచ్చని స్థితిలో జీవించుటకన్నా అసలు ఆయన కొరకు జీవించుట మానివేయుట మేలు కదా! అనే విధముగా దేవుడు హెచ్చరించుచున్నాడు.

అందుచేత నేనే కొన్ని ప్రాముఖ్యమైన విషయాలను ఎన్నిక చేసుకొనవలెనని ఆయన మనలను అడుగుచున్నాడు.

**ప్రకటన 3:18,19లో యేసు మనకు ఇచ్చే సలహా ఏమిటి?**

బైబిలు కాలములో 'కొనుట' అనే పదము వ్యాపారము లేక వస్తుమార్పిడి చేసుకొనుటకు సంబంధించిన భావము కలిగిన పదముగా గుర్తింపు పొందెను. అందుచేత యేసును గూర్చి గాని, బైబిలు సత్యమును గూర్చి గాని లక్ష్యపెట్టని మన హృదయమును ఆయనకివ్వమని బేరమాడుచున్నాడు. దానికి ప్రతిఫలముగా యేసు మనకు బంగారమును, ధరించుకొనుటకు తెల్లని వస్త్రములను, దృష్టి కలుగునట్లు కన్నులకు కాటుకను అనుగ్రహిస్తానని వాగ్దానము చేయుచున్నాడు. వస్త్రములను ధరించినట్లు ఆయన యొక్క పరిపూర్ణ విధేయతను ధరించుకొనమని కోరుచున్నాడు. ఆయనతో సజీవ బాంధవ్యము కలిగియుంటే మనకేది అవసరమో దానిని యేసు మనకిచ్చును. ఏది కొదువుగా ఉన్నదో అవి యేసు వద్ద కలవు. వాటిని పొందుటకు కోరిక ఉండాలి.

నేడు ప్రకటన 3:18,19 ఎట్టి నిరీక్షణను నీకు కలుగజేయుచున్నది?

**సోమవారం** **మార్చి 30**

## తప్పులు సరిచేసుకొనుట, మార్పు చెందుట, ప్రతిఫలము పొందుట (ప్రక3:20)

యేసు ఈ విధముగా చెప్పెను. "నేను ప్రేమించు వారినందరిని గద్దించి శిక్షించుచున్నాను. గనుక నీవు ఆసక్తి కలిగి మారుమనస్సు పొందుము" (ప్రకటన 3:19) మనలను గూర్చి గాని మన భవిష్యత్తును గూర్చి గాని యేసు ఏమాత్రము లక్ష్యము చేయుటలేదు అని ఆయనను ఎవరూ నిందించుటకు అవకాశములేదు. యేసు మనలను గాఢంగా ప్రేమించుచున్నాడు. మన చెడు ప్రవర్తనను ఆయన సరిచేయును. మనకు అవసరమైనపుడు మాత్రమే మనమాయన యొద్దకు వెళ్ళుట ఆయనకు ఇష్టముండదు. మన విధేయతను ఆయన మిక్కుటముగా కోరుచున్నాడు.

యేసు మన మేలును కోరినవాడై హెచ్చరిస్తున్నాడు. మన పాపములు ఒప్పుకొని ఇక పాపము చేయకూడదని కోరుచున్నాడు. తప్పు చేసామని గ్రహించనియెడల పాపము చేయుట మానము. అందుచేతనే మనలో ఉన్న తప్పులను యేసు చూపించుచున్నాడు. మనము చాలా ఉత్తమమైన వారుము, ధనవంతులమని అనుకొనుచున్నాము. అయితే మన నిజస్థితిని గూర్చి యేసు ఈవిధముగా చెప్పుచున్నాడు. "నీవు దౌర్భాగ్యుడవును, దిక్కుమాలినవాడవును, దరిద్రుడవును, గ్రుడ్డివాడవును, దిగంబరుడవునైయున్నావు" (ప్రకటన 3:17).

**ప్రకటన 3:20 చదువుడి. ఈ వాక్యములో యేసు మనకు చేయుచున్న వాగ్దానమేమిటి? ఆ ప్రత్యేకవరమును పొందుటకు ఏమి చేయవలెను?**

ప్రకటన 3:20లో సుందరమైన పద చిత్రము కనిపిస్తుంది. నీతోను మరియు నాతోను

యేసు భోజన బల్ల యొద్ద కూర్చొని భోజనము చేయుదును అని చెప్పుచున్నాడు. ఒకే బల్ల యొద్ద యేసుతో భోజనము చేసే యోగ్యత మనకు కలుగుతుందని నీవెపుడైనా ఊహించితివా? యేసు మనతో మంచి ఆహారమును తినుచూ, మంచి సంభాషణ అనుభవము కలిగియుండాలని ప్రగాఢముగా కోరుకొనుచున్నాడు. ఈ సుందరమైన పదచిత్రము, యేసుతో సామీప్యముగా జీవించుచు, ప్రేమను తెలిపెడు బంధుత్వమును ఆయన మనకు సూచించునట్లు కనబడుచున్నది. అటువంటి సన్నిహిత బాంధవ్యము మనము యేసుతో కలిగి యుండాలని ఆయన మనలను ఆహ్వానించుచున్నాడు.

యేసు ఓర్పుగలవాడు. ఆయన నీ హృదయ ద్వారము యొద్ద నిలుచుండి తట్టుచున్నాడు. నీవు నీ హృదయ ద్వారమును తెరచి నీలోనికి ఆయనను ప్రవేశింపనియ్యమని ఆయన కాచుకొని యున్నాడు. బలవంతముగా ఆయన నీ హృదయ ద్వారమును తెరువడు లేక ఆయనతో సంభాషించమని బలవంతము చేయడు. సమయము బహు స్వల్పముగానున్నది, నీ హృదయ ద్వారము తెరవమని యేసు తట్టుచున్నాడని భావించిన యెడల దానిని తెరువుము. ఆయన నీ జీవితములో ప్రవేశించాలని కాచుకొనియున్నాడు.

యేసు మనతో కలిసి భుజించాలని సూచించే పదచిత్రము ఆయన మనతో కలిసియుండాలని సూచించే బాంధవ్యమును గూర్చి వివరించుచున్నది. ఒక దినమున మనము యేసును ముఖాముఖిగా చూడబోవుచున్నాము. ఆయన యెడల నీకున్న గాఢమైన ప్రేమను తెలియజేయుటకు ఆ దినమున నీ కిరీటమును తీసి ఆయన పాదములచెంత సమర్పింతువు. దేవుని సింహాసనము చుట్టూ చేరి స్తుతించుచున్న కోట్లాదిమంది దేవదూతలు మరియు మనుష్యులతో నీవు కూడా చేరి దేవునిని స్తుతిస్తావు. (ప్రకటన 4:9-11; ప్రకటన 5:11-14) ఈ భూమి మీద ఎదుర్కొనిన శ్రమలను గుర్తు చేసుకున్నపుడు, పరలోకములో అనుభవిస్తున్న సంతోష స్థితితో పోల్చుకున్నపుడు అది మేలుకే జరిగిందని గ్రహింతువు. ఈ భూమి మీద నీవు యేసుతో గడిపిన సమయమును బట్టి చింతించవు. అది నీకు సంతోషమును దాచియుంచినది.

**ఇప్పుడు యేసు నీ హృదయ ద్వారమును తెరువమని తట్టుచున్నాడు. దాన్ని తెరచుటకు ఎన్నిక చేసుకో. ఈ నిర్ణయము తీసుకొనుటకు సిలువ నీకే విధంగా సహాయపడగలదు?**

**మంగళవారం** **మార్చి 31**

## శాశ్వతమైన ప్రేమ (ఆది 2:7)

యేసు మన హృదయములలో ఉన్న తప్పిదమును (సమస్యను) మనకు చూపించుచున్నాడు. అటు తరువాత మనము సాతానుకు మరియు పాపమునకు వ్యతిరేకముగా చేయు పోరాటమును జయించవలసి యుందని యేసు మనకు బోధించుచున్నాడు. "నేను జయించి నా తండ్రితో కూడ ఆయన సింహాసనమునందు కూర్చుండియున్న ప్రకారము జయించువానిని నాతో కూడ నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను" (ప్రకటన 3:21). మనలో కొంతమందికి స్వార్థముతో కూడిన స్వప్రయోజనమునకు వ్యతిరేకముగా పోరాడడమే

మన జీవితాలలో చేసే పోరాటములలో అతి పెద్దది. ఆ పోరాటములో విజయము సాధించాలనుకున్నట్లయితే ముందుగా మనము బలహీనులమని గ్రహించాలి. ఈ విషయములో యేసు మనకు చేసిన హెచ్చరికను అంగీకరించాలి. మన పాపములను మనము ఒప్పుకోవాలి. అంతట యేసు యొక్క జీవితములో కనుపరచిన పరిపూర్ణ విధేయతను వస్త్రములవలె మనము ధరించుకోవాలి. మన నేత్రములకు స్వస్థత అనుగ్రహించమని యేసును ప్రార్థించాలి. అప్పుడు నిజముగా మన పాపములను మనము చూడగలుగుదుము.

మన హృదయములు "నులివెచ్చని స్థితిలో" ఉన్నవని యేసు గ్రహించెను. మనము యేసును ఏవిధముగా ప్రేమించవలసి యున్నామో ఆవిధముగా ప్రేమించలేకపోతున్నాము. యేసు మనలను ఈ విధముగా ప్రోత్సహించుచున్నాడు. "నేను నా శత్రువులను జయించిన ప్రకారము, ప్రతివారును సాతానును జయించినయెడల, వారును నేను జయించినట్లుగానే ఆయన సింహాసనము మీద కూర్చుండనిచ్చును" (ప్రకటన 3:21) మనలను రక్షించుటకు యేసు మరణించెను గనుక ఆయన పాపమునకు వ్యతిరేకముగా చేసిన పోరాటములో విజయము సాధించెను. మరియు పాపము మనలను కోరే శిక్షను యేసు తొలగించెను. అందుచేత మనము పాపమునకు వ్యతిరేకముగా పోరాడవలసిన యుద్ధములను గూర్చి యేసు గ్రహించెను. మనకు సహాయము చేయుదునని ఆయన వాగ్దానము చేయుచున్నాడు.

దేవునితో బాంధవ్యము కలిగియుండుటకు ఇవ్వబడిన ఆహ్వానమును బైబిలులో పేర్కొనబడిన అనేకమంది ప్రజలు అంగీకరించారు. బైబిలంతటికి ఈ భావము అతి ప్రాముఖ్యమైన అంశముగా నిలిచెను. బైబిలు కాలములలో నుండి పేర్కొనబడిన కొంతమంది వ్యక్తులను పరిశీలించినప్పుడు వేర్వేరు కాలములలో వేర్వేరు విధములుగా దేవుడు వారితో కలిసి పని చేసినట్లు మనము గ్రహించగలము.

**వేర్వేరు స్థలములలో, వేర్వేరు కాలములలో దేవుడు ప్రజలతో కలిసి పని చేసినట్లు ఈ క్రింద పేర్కొనబడిన వృత్తాంతములు మనకేమి బోధించుచున్నవి?**

ఆది కాండము 2:7; ఆది 3:8-10 ..........................................

ఆది కాండము 5:24 ..........................................

ఆది కాండము 6:13 ..........................................

ఆది కాండము 12:1-4 ..........................................

నిర్గమ 34:29 ..........................................

ఈ పై వాక్యాలు మనకు చూపించినట్లు దేవుడు తన బిడ్డలతో సమీప బాంధవ్యములో ఉండాలని కోరుకున్నట్లు మనము గ్రహించగలము. ఇప్పుడు దేవుడు నిన్ను దగ్గరగా చేర్చుకోవాలని కోరుచున్నాడు. ఈ భావమును గూర్చి మనము యిర్మియా 31:3,4లో చదువవచ్చు.

దేవుడు నిన్ను వెదకుచున్నాడు. ఆయనకు సమీపముగా రమ్మని నిన్ను ఆహ్వానించుచున్నాడు. నీతో ఆయన బాంధవ్యమును నిర్మించుకోవాలని కోరుచున్నాడు.

అది గనుక జరగనియెడల మనలను మనమే నిందించుకొనవలెను గాని దేవునిని మనము నిందించజాలము.

నీ జీవితములో నిన్ను దేవుని నుండి ఏ విషయాలు వేరు చేయుచున్నవి? వాటిని నీవు విడనాడుటకు అవసరమైన బలము కొరకు దేవునిని వేడుకొనుము.

**బుధవారం** **ఏప్రిల్ 1**

## యేసులో జీవించుట (యోహాను 15:1-11)

యేసు యొక్క శిష్యులు మేడ గదిని విడిచి ఆయన వెంబడివెళ్ళిరి. వారందరు మేడ గది మెట్లు దిగి క్రిందనున్న వీధిలోనికి వెళ్ళాలి. అటు తరువాత వారందరు కలిసి నడుచుకుంటూ గెత్సేమనే అనబడిన చోటుకు వచ్చిరి. అది రాత్రి సమయము. మానవ చరిత్రలో రాత్రులన్నింటిలో అతి ప్రాముఖ్యమైన రాత్రి అని యేసు యొక్క శిష్యులు మేడ గదిని విడిచి పెట్టకముందు యేసు చాలా శక్తివంతమైన తన సత్యములను వారికి వివరించెను.

**యోహాను 15:1-11లో యేసు ఏమి చెప్పెను?**

దేవునితో సన్నిహిత సాంగత్యము ఏవిధముగా కలిగి యుండాలో యేసు ఈ వాక్యములలో వివరించెను. దానిని మనము ఏవిధముగా చేయగలము? “ప్రతి తీగె ద్రాక్షావల్లితో నిలిచి యుంటే గాని ఫలించనట్లు మనము కూడా ఫలించునట్లు యేసునందు నిలిచియుండాలి (యోహాను 15:14). మరియు “నిలిచియుంటే గాని” (యోహాను 15:4) అనే ఈ మాటలు ఎన్నిసార్లు పేర్కొనబడినవి కదా? అవును ఈ భావము చాలా ప్రాముఖ్యమైనది. మనము యేసునందు నిలిచియుండాలనుకున్నట్లయితే ఆయన మన హృదయాలలో జీవించవలసి యున్నది (యోహాను 15:1-11 చదువుడి).

సిలువ మీద యేసు త్వరలో మరణించనైయున్నాడు. యేసును వెంబడించేవారు ఆయనలో జీవించవలసి యున్నదనే విషయాన్ని ఆయన సిలువ మీద మరణించేముందు వారు గ్రహించాలని కోరియున్నాడు.

యేసు ద్రాక్షావల్లి వంటివాడు. మనము ద్రాక్షావల్లిలో నిలిచియుండే తీగెలు వంటివారము. మనము యేసులో నిలిచియున్నపుడు ఫలమును ఫలిస్తాము. ఈ ఫలము ఏమిటి? జవాబు కొరకు (గలతీ 5:22,23 మరియు ఎఫెసి 5:9 చదువుడి) మనము ఫలించి ఎదుగుటకు మనకు సహాయము అవసరము. కొన్నిసార్లు మనము యేసుతో నిలిచియున్నామనే విధముగా ప్రవర్తించవచ్చును. అయితే మనస్సుల ద్వారా, హృదయముల ద్వారా నిజముగా యేసుతో అంటుకట్టబడి యుండని యెడల మన జీవితములో ఫలము కనిపించదు లేక మనము ఫలము ఫలించము లేక మనలో మంచి ప్రవర్తన ఉండదు. అదే సంభవిస్తే మనలో ఆధ్యాత్మిక జీవము లోపిస్తుంది. మరియు మనము శక్తిహీనులుగా మిగిలిపోతాము. నిజమైన ద్రాక్షావల్లియైన యేసునుండి ఫలించని మృతమైన తీగెలవంటి

మనలను (నరులను) దేవుడు నరికి వేస్తాడు. మనము అధికముగా ఫలమును ఫలించినను తీగెలమైన మనలను, ఇంకా ఫలభరితమైన మంచి జీవితము జీవించు నిమిత్తము దేవుడు మన జీవితములోనుండి అక్కరలేని లేక పనికిరాని భాగములను ఖండించును.

మనందరికి నొప్పి కలుగజేయు అనుభవములు ఉంటాయి. మనము యేసునందు జీవించిన యెడల ఈ అనుభవములు మనము బలముగా పెరుగుటకు సహాయపడును. మనము ఫలించే ఫలము యేసుకు చెందిన వారమని ప్రతి ఒక్కరికి చూపించును. మనలో కనిపించే ఆశ్చర్యకరమైన మార్పులను చూసిన ప్రజలు యేసును స్తుతిస్తారు. యేసులో జీవించినపుడు సంతోషముతో నిండి ఉంటాము. యేసు మనలను చేయమని చెప్పిన ప్రతి పనిని చేస్తాము (1యోహాను 5:3) మనము యేసులో జీవించినచో ప్రకటన 3:20లో యేసు పేర్కొనిన అన్ని సమస్యలు పరిష్కరింపబడును. మన హృదయములలో యేసు చెంతకు మనము నడిపింపబడుటకు ఆయన ప్రేమ మార్గమును చూపును. ఆయన ప్రేమను తెలుసుకున్నపుడు దేవునిని ఇతర ప్రజలను ప్రేమించగల్గుదుము.

**గురువారం** **ఏప్రిల్ 2**

## ద్రాక్షావల్లితో నిలిచియుండుట (లూకా 11:13)

కొన్ని సమయములలో మన పరిపూర్ణమైన హృదయములతో యేసుతో నిలిచి యుండకపోవచ్చును. మనము క్రమముగా క్రైస్తవ దేవాలయమునకు వెళ్ళవచ్చును. అనుదిన కార్యక్రమములలో దేవునికి ప్రార్ధించవచ్చును. ఏది న్యాయమనుకుంటామో దానిని చేయవచ్చును. అయితే మన అంతరంగికముగ మనము మృతులము అనే స్థితి కలిగి యుండవచ్చును. ఎందువలన అటువంటి భావము మనలను వెంటాడును? దానికి జవాబు ఏమైయుంటుంది? ద్రాక్షావల్లితో తీగలు నిలిచియుండునట్లుగానే మనము యేసుతో నిలిచియుంటున్నాము తప్ప ఆయనతో మన బాంధవ్యము పరిపూర్ణముగా ఉండుటలేదు. దేవుడే మనలను ప్రేమించాడు. మన చెంతకు రావడానికి ఆయనే ముందుగా అడుగులు వేసెను, మరియు మనతో ఒక బాంధవ్యమును ఆరంభించెను. ఆయన చెంతకు మనము వచ్చుచున్నామంటే ఆయన మనకు చేసిన ఉపకారములను బట్టే వచ్చుచున్నాము. ఆయన ముందుగానే మన చెంతకు వచ్చెను గనుక మనము ఆయన చెంతకు వచ్చుచున్నాము.

దేవుని గూర్చిన ఈ భావమును అర్ధము చేసుకొనుటకు ద్రాక్షావల్లి మనకు సహాయపడగలదు. శీతాకాలములో ద్రాక్షావల్లి మీద నిలిచియున్న తీగలపై మొలచిన మొగ్గలు ఎండిపోతాయి. తరువాత వసంత ఋతువు వచ్చినపుడు భూమి వేడెక్కును, ద్రాక్షవల్లి చెట్టు వేరులు నీటిని పీల్చుకొనును. ఆ నీరు చెట్టు రసముగా మారి అడుగు నుండి ద్రాక్షావల్లి తీగలపై మొలచిన మొగ్గల వరకు ప్రవహించును. వేరుల ద్వారా పీల్చుకొనబడిన నీరు చెట్టు యొక్క రసముగా మారుట వలన ఇప్పుడది చెట్టులో ద్రవరూపములో ఉన్న భాగమైపోతుంది. అప్పుడు ద్రాక్షావల్లి ఎదగడం ఆరంభిస్తుంది. చెట్టులో రసములో లేనియెడల దానిలో ఎదుగుదల అనునదే సంభవించదు.

ద్రాక్షావల్లిలో రసము ఉన్నట్లే దానికి సమానముగా మన జీవితములలో పరిశుద్ధాత్ముడు ఉన్నాడు. మనము ఎండిపోయిన లేక చచ్చిపోయిన కొమ్మలేక తీగ వంటి వారమే కావచ్చు. అయితే మనము దేవునితో సమయము గడుపుటకు తీర్మానించుకున్నపుడు దేవుడు తన పరిశుద్ధాత్ముని పంపిస్తాడు. పరిశుద్ధాత్ముడు మనలను నూతన జీవముతో నింపును. అంతట మనము దేవునిలో ఎదుగుట ఆరంభిస్తాము. అదే రీతిలో యేసునందు జీవించుటకు ఎన్నిక చేసుకొనవలెను. మన హృదయములను తన పరిశుద్ధాత్మతో నింపమని దేవునిని వేడుకొనవలెను.

**లూకా 11:13; యిర్మీయా 31:3; 1యోహాను 4:19 మరియు రోమా 8:9-11 చదువుడి. ఈ వాక్యములు ఏ ప్రాముఖ్యమైన వర్తమానమును బోధించుచున్నవి?**

దేవునిలో పెరుగుటకు పరిశుద్ధాత్ముడు మనకు సహాయము చేయును. నిజమైన ద్రాక్షావల్లి యైన యేసుతో మనము ఆరోగ్యవంతులముగా నిలిచియుండునట్లు ఆ బాధ్యతను పరిశుద్ధాత్ముడు నెరవేర్చును. అనుదినము పరిశుద్ధాత్మ వరమును మనకు అనుగ్రహించమని దేవునిని వేడుకొనవలసి యున్నది. ఈ క్రింద సూచించబడిన కార్య నిర్వహణ నిమిత్తమై యేసు పరిశుద్ధాత్మను మన కొరకు భూమి మీదకు పంపించును. పరిశుద్ధాత్మ మనకు ఈ విధముగా సహాయపడును.

- ఆదరణ కర్తగా (యోహాను 14:16-18)
- యేసును మనకు చూపించుట కొరకు (యోహాను 15:26)
- పాపమును గూర్చిన సత్యమును మనకు వివరించుట కొరకు (యోహాను 16:7,8)
- బైబిలులోని సర్వసత్యములోనికి మనలను నడిపించుట కొరకు (యోహాను 16:13).

**పైన పేర్కొనబడిన విషయాలను మరొకసారి చదువుడి. పరిశుద్ధాత్ముడు మనకు చేసే ప్రతి సహాయము దేవునితో మన బంధుత్వము మెరుగుపడునట్లు ఎట్లు సహాయపడును?**

**శుక్రవారం** **ఏప్రిల్ 3**

## అదనపు అధ్యయనము

యేసుతో మనము నిలిచియుండాలని కోరుకున్నట్లయితే మనము అనుదినము పరిశుద్ధాత్మ సహాయము కొరకు విన్నవించుకొనవలెను. దేవునికి మన జీవితాలను పరిపూర్ణముగా సమర్పించుకొనవలెను. హృదయపూర్వకముగా ఆయనను సేవించవలెను. దేవుడు మనతో సంభాషించుటకు వీలుగా అన్నివేళలా మన హృదయాలను దేవునికి తెరచియుంచాలి. సజీవముగా ఉన్న ద్రాక్షావల్లితో తీగెలు ఏవిధముగా నిలిచియుంటాయో అదే రీతిగా మనము యేసును బిగువుగా పట్టుకొని యుండాలి. అప్పుడు మాత్రమే చెట్టు బోదెలోనికి రసము అన్ని వేళలా కొమ్మలకు తీగెలకు చేరగలదు. అదే రీతిగా మనకు అవసరమైన విషయాలు

పొందుటకు యేసుని హత్తుకొని యుండాలి. ఆయన బలము, ప్రేమ మనకు అవసరము విశ్వాసము ద్వారా ఈ విషయాలను మనము యేసు నుండి పొందగలుగుదుము” –ఎలెన్ జి వైట్, యుగయుగాల ఆకాంక్ష, పుట 676.

“ఎండిపోయిన ద్రాక్షావల్లి నుండి వేరుచేయబడిన ఒక చిన్న కొమ్మ లేక తీగ యొక్క పరిస్థితి ఏమిటి? ఎండిపోయిన ఆ చిన్న కొమ్మ ద్రాక్షవల్లి చెట్టు బోదెకు ఎట్లు నిలిచియుండగలదు? ఆ కొమ్మ ఏవిధముగా తిరిగి జీవము కలిగిన కొమ్మగానే చేయబడును? సజీవముగా ఉన్న ద్రాక్షావల్లి నుండి చెట్టు రసమును ఈ ఎండిపోయిన కొమ్మ తిరిగి పొందాలనుకున్నట్లయితే అదెట్లు ఆరంభమవుతుంది. ఎండిపోయిన ఆ కొమ్మ ద్రాక్షావల్లితో సన్నిహిత సంబంధములోనికి తీసుకొని రావలెను. ప్రాణము నిచ్చే ద్రాక్షావల్లితో ప్రతి కొమ్మ లేక తీగె చాలా బిగుతుగా హత్తుకొని యుండవలెను. అటు తరువాత త్వరలోనే ద్రాక్షావల్లి యొక్క ప్రాణము ప్రతి కొమ్మకు ఒక భాగముగా మారును. అప్పుడు కొమ్మ సజీవ ద్రాక్షావల్లిలో భాగముగా ఎదిగి ఫలించును” –ఎలెన్ జి వైట్, చేతి వ్రాత ప్రతి 67,1897.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. నీ జీవితమును గురించి మరొకసారి వెనుదిరిగి ఆలోచించు. నీవు వెచ్చగాను లేక చల్లగాను లేక నులివెచ్చని స్థితిలో ఉండుటకు గల కారణమునకు సంబంధించిన అనుభవము ఏమైనా నీకు ఉన్నదా? ప్రకటన 3:17లో సూచించబడునట్లు మీ పరిస్థితి ఉన్నదని వారితో యేసు చెప్పెను. గతములోని ఏ అనుభవములు నిన్ను నీ హృదయములో దేవునికి సమీపముగా చేర్చినవి?
2. మనము అనుదినము పరిశుద్ధాత్మ సహాయము కొరకు దేవునికి విజ్ఞాపన చేయవలసి యున్నామని ఎలెన్ జి వైట్ సూచించుచున్నారు. ఎంత తరచుగా పరిశుద్ధాత్మ కొరకు నీవు ప్రార్ధించుచున్నావు? అనుదినము నీవు పరిశుద్ధాత్మ కొరకు ప్రార్ధించిన యెడల వచ్చే మార్పు ఏమై ఉంటుందని నీవు భావించుచున్నావు?
3. మన పూర్ణ హృదయములతో క్రైస్తవ సంఘ సభ్యులముగా పరిశుద్ధాత్మ కొరకు ప్రార్ధించిన యెడల ఎటువంటి మార్పు సంభవిస్తుందని నీవనుకొనుచున్నావు?
4. నీ హృదయములో దేవుడు సన్నిహితముగా ఉండాలని కోరుచున్నాడు. దేవునితో నీకున్న బాంధవ్యము ఏ స్థితిలో ఉన్నదో చిత్తశుద్దితో ఆలోచించు. నీ హృదయముతో నీవు దేవునికి సమీపముగా జీవించకోరిన యెడల నీవు అనుసరించవలసిన నిర్ణయాలు ఏమిటి?

❖❖❖